భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL



# తెలంగాణలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు



భారత్ సమాచార్.నెట్, హైదరాబాద్: తెలంగాణలోని పలు జిల్లాల్లో సోమవారం భారీ వర్షాలు పడనున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, హైదరాబాద్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని పేర్కొంది. ఈ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాతావరణ మార్పుల దృష్ట్యా ప్రయాణాలు చేసేవారు జాగ్రత్తలు పాటించాలని అధికారులు తెలిపారు. నగరాలు, పట్టణాల్లో లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.

© 2025 Bharath Samachar